

# తెలంగాణ చౌక్

ఉద్యమ కథల తొలి సంకలనం

సంపాదకులు : కర్ర ఎల్లారెడ్డి  బి.ఎ.ఎస్.స్వామి

# 2011
# తెలంగాణ చౌక్

## తెలంగాణ ఉద్యమ తొలి కథా సంకలనం


సంపాదకులు

**కర్ర ఎల్లారెడ్డి**

**డా॥ బి.వి.ఎన్. స్వామి**



ప్రచురణ :

**తెలంగాణ సాహితి పబ్లికేషన్స్**

2-5-426, అదాలతు వెనుక, సుబేదారి,

హనుమకొండ, 506-001. ఫోన్ : 98662 52260

**2011 Telangana Chowk**
Editors : **Karra Yella Reddy, BVN Swamy**

**First Edition :** Novermber, 2011
**Copies :** 1000
**Indian Price** : Rs. 95

For Copies : **Karra Vijaya**
2-5-426, Behind Adalath,
Hanumakonda – 506 001. A.P.

**Vishalandra Book House**
Abids, Hyderabad & All Branches

**Sahachara Book Mark,**
Baghlingampally, Hyderabad.

**Disha Pustaka Kendram**
Chikkadapply, Hyd.

**Navodaya Book House**
Kachiguda Cross Road, Hyderabad.

**Navayuga Book House**
Koti, Hyderabad.

**Design & Layout :** Kranthi 9948114501

**Printing:**
Akruthi Offset Printers,
Chikkadapally, Hyderabad.
Ph : 040-27664525



# కథలు, కథలుగా...

| | | |
|---|---|---|
| తేటతెల్లంగా... *సంపాదకులు* | | *05* |
| ముందుమాట ... *జయధీర్ తిరుమలరావు* | | *07* |
| 1 | మా పంతులు ... *పాకాల యశోదారెడ్డి* | *15* |
| 2 | స్వప్నలోకంలో సత్యలోకం.. *కాసారపు సంజీవయ్యగౌడ్* | *19* |
| 3 | కానిస్టేబుల్ కామయ్య ... *కాసారపు సంజీవయ్య* | *23* |
| 4 | ఇదా నాయ్యం !... *యన్. కె. అశోక్ కుమార్* | *26* |
| 5 | ప్రాంతీయం.. *కాసుల ప్రతాపరెడ్డి* | *31* |
| 6 | చేదు జ్ఞాపకం... *పంజాల జగన్నాథం* | *35* |
| 7 | నెత్తుటి గుడ్డు నా తెలంగాణ... *జీవన్* | *39* |
| 8 | సంకర విత్తులు... *పులుగు శ్రీనివాస్* | *50* |
| 9 | పోరుబాట... *కూతురు రాంరెడ్డి* | *67* |
| 10 | నిత్య గాయాల నది... *బెజ్జారపు రవీందర్* | *78* |
| 11 | రేపు మాపు అను | |
| | ఒక విడాకుల కథ... *పెద్దింటి అశోక్‌కుమార్* | *85* |
| 12 | ఆయుధం ... *సి.హెచ్. మధు* | *94* |
| 13 | బకరా... *గొట్టిముక్కల కమలాకర్* | *99* |
| 14 | వర్తమాన చిత్రపటం... *డా॥ బి.వి.ఎన్.స్వామి* | *106* |
| 15 | నిర్ణయం... *ఐతా చంద్రయ్య* | *112* |
| 16 | మనాది... *వెగ్గలం రవి* | *116* |
| 17 | అడుసు... *జాతశ్రీ* | *121* |
| 18 | తెలంగాణ తల్లి... *పి. చంద్* | *126* |
| 19 | తెలం'గానం'... *ఓదెల వెంకటేశ్వర్లు* | *134* |
| మనోడి కథ ... *చింతం ధనుంజయ* | | *138* |

# VAAGDEVI INSTITUTIONS

ENGINEERING

**Vaagdevi College of Engineering** (Accredited by NBA,) Bollikunta, Warangal
**Vaagdevi Engineering College,** Bollikunta, Warangal
**Jayamukhi Institute of Technological Sciences** (Accredited by NBA), Narsampet
**Ganapathy Engineering College,** Hunter Road, Warangal
**Ganapathy College of Engineering,** Hunter Road, Warangal
**Anurag College of Engineering,** Aushapur, Ghatkesar, RR Dist.

PHARMACY

**Vaagdevi College of Pharmacy,** Kishanpura, Hanumkonda
**Vaagdevi Institute of Pharmaceutical Sciences,** Bollikunta, Warangal
**Vaagdevi Pharmacy College,** Bollikunta, Warangal
**Jayamukhi College of Pharmacy,** Narsampet, Warangal
**Jayamukhi College of Pharmacy,** Narsampet, Warangal

MEDICAL

**Vaagdevi Ayurvedic Medical College,** Bollikunta, Warangal
**Vaagdevi College of Physiotherapy,** Hanamkonda
**Vaagdevi School of Nursing,** Hanamkonda

BUSINESS MANAGEMENT

**Vaagdevi PG College (MBA),** Kishanpura, Warangal
**Vaagdevi Institute of Management Sciences,** Bollikunta, Warangal
**Jayamukhi Institute of Management Sciences,** Narsampet, Warangal
**Jayamukhi Institute of Management Science,** Narsampet, Warangal
(Additionally MBA & MCA courses are also available in all the above engineering colleges of our group)

EDUCATION

**Vaagdevi College of Education,** Parkal, Warangal
**Ganapathi College of Education,** Parkal, Warangal
**Viswambhara College of Education,** Bollikunta, Warangal
**Jayamukhi College of Education,** Narsampet, Warangal
**Ganapathy Degree College,** Parkal, Warangal




సంపాదకుల మాట

# తేట తెల్లంగా

భాషా ప్రయుక్త రాష్ట్రాల అవతరణలో ఆంధ్రప్రదేశ్ మొదటి వరుసలో ఉంది. ఆంధ్రరాష్ట్ర రాజధాని నగర సమస్యని తీర్చడానికి ఆంధ్రప్రదేశ్ ఏర్పడిందనే విషయం అడుగు వరుసలోకి నెట్టబడింది. ఒక నిజం సమాధిలోకి వెళ్ళి, అబద్ధం అందమైన మడతల్లో ఉపరితలాన విహరిస్తున్నది. కృష్ణానది కుడి, ఎడమ కాలువలు, నీటి రాజకీయాల్లోని చాణక్యాన్ని నిరూపించాయి. ఒక అబద్ధం, పచ్చి నిజంగా చలామణి అవుతున్నది. ఆరుగాలం శ్రమించి ఆహార పంటలు పండించే వారికి, వాణిజ్య పంటల వ్యవసాయం నేర్పడం ఒక పరిణామం. దాంతో ఆహారపంటల రైతు ఆత్మహత్యల రుతువు లోకి, వాణిజ్యపంటల వ్యాపారి అందలాల వరుసలోకి వెళ్ళడం ఒక క్రమం. నేర్పడం, నేర్చుకోవడం రెండూ అభివృద్ధి వైపు జరగాలి. నేర్చుకొనేవారు ఒక మెట్టుదిగితే, నేర్పేవారు రెండు మెట్లు ఎదగడం జరిగింది. అనాగరికులనే నిందవేసి, సంస్కృతిని కాలరాసి,తమ నాగరికాన్ని రుద్దడం ఒక మాయోపాయం. చదువు సంధ్యలు లేనివారని, పాలనా వ్యవహారాలకు తగనివారని, అన్ని ఉద్యోగాల్లోకి చొరబడి, తమ నిరుద్యోగాన్ని వదలించుకొని, ఇతరుల్ని, పనికిరాని వారిగా నిరూపించడం ఒక చాణక్యం. అన్ని యాసల్లో, నా యాసే భేషయా, అదియే భాషయా అనడం ఒక నంగనా చితనం. ఇలా చెప్పుకుంటూ పోతే అనేకం కనిపిస్తాయి.

ఈ కిందిమీద వ్యవహారం విజయవంతంగా నడిపిన వారు సీమాంధ్రులు. అందుకు ప్రయోగశాల అయింది తెలంగాణ. ఇక్కడి ప్రజల వెనకబాటుతనం వలసాంధ్రులకు వరమైంది. ఇక్కడి భూమి జాగలు అక్కడి సిరిసంపదలుగా మారాయి. వనరులపై పట్టు బిగించిన చేయి, ఈ ప్రాంతపు పాలకుల్ని సైతం ధృతరాష్ట్రులుగా మార్చింది. ఆకలి అందుకోవడాన్ని నేర్పుతుంది. అందులో భాగంగానే ఇక్కడ పోరాటాలు విలసిల్లాయి. తమవారితో పోరు సలిపినవారికి, పరాయివారో లెక్కా! ప్రత్యేక తెలంగాణ ఉద్యమం ఆ సాళ్ళలో నుండే వచ్చింది. అది విద్యార్థి ఉద్యమంగా, రాజకీయపార్టీల

ఉద్యమంగా వెరసి ప్రజాపోరుగా మారి భూత, వర్తమానాల గుండా నడిచి, భవిష్యత్తులోకి పయనిస్తున్నది.

ఇది తెలంగాణలో ఆత్మహత్యల రుతువు. ఆకలి కేకల మాసం. ఆందోళనా పక్షం. నిరాహారపు వారం. పెట్టుబడి రాజకీయాల దినం. ఈ నిజాలు అనేక రూపాల్లో కనపడుతున్నాయి. చాకలి, మంగలి సబ్బండ వర్ణాల వారు తమ వృత్తులను బంద్‌పెట్టి తడాఖా చూపించారు. విద్యార్థుల త్యాగాలు శత్రువులను సైతం విచలితుల్ని చేసాయి. రాజకీయపార్టీల ముద్దిలేని కదుముంతలతనం బట్టబయలయి, ఆ నాయకుల సహస్ర నాలుకలు బయటపడడం కనిపించింది. చీకటి పార్శ్వపు కొత్తకోనాలను, సగటు మనషి వెలుతురులో చూడగలిగాడు. ఇలాంటి వెన్నో తెలంగాణరాష్ట్ర సాధన క్రమంలో కనిపించాయి.

సాహిత్యం ఉపరితలాంశమే అయినప్పటికీ, పునాది సంబంధాల్ని బహిరంగ పరుస్తూ, వాటి మార్పుపై ప్రభావం చూపెట్టేదిగా ఉంటుంది. ఒక్కోసారి ఉద్యమాల్ని యధాతథంగా ఆవిష్కరించే సాధనమవుతుంది. మరోసారి దారి దీపం అవుతుంది. తెలంగాణ ఉద్యమాన్ని చిత్రించే కథలు అడపాదడపా అగుపించాయి. మరిన్నికథలు రావాల్సిన అవసరం ఉందనిపిం చింది. కొత్త కథల్ని రాయించాలినిపించింది. వచ్చిన కథలతో ఒక కథా సంకలనం తేవాలనే సంకల్పం కలిగింది. ఈ ఆలోచనకు బీజం వేసి, ప్రేరణ నిచ్చింది ప్రఖ్యాత కథా రచయిత తుమ్మేటి రఘోత్తమరెడ్డి.

గత పరిశోధనానుభవం ఈ ప్రయత్నానికి ఆసర అయింది. 1969 నాటి కథల వేటలో పడ్డాం. ఆనాడు అచ్చయిన మూడు కథల లభించాయి. ఈ సేకరణ వెనుక సంగిశెట్టి శ్రీనివాస్ తోడ్పాటు ఉంది.

శక్తి మేరకు వెతికిన ఫలితంగా అందుబాటులోకి వచ్చిన అచ్చయిన కథల్ని సంకలనంలో చేర్చాం. ఆయా కథకుల సహకారం మరువలేనది.

ఉద్యమ కథలు కావాలని పత్రికల్లో మేమిచ్చిన ప్రకటన మేరకు కథలు పంపిన వారికి ధన్యవాదములు. లభ్యమైన కథలు, కొత్తగా అందిన కథలను కలిపితే తప్ప కథాసంకలనం సమగ్రం కాదని తలచాము. అందుకే ప్రత్యేకంగా కొందరు కథకులతో వీలైతే కథలు రాయమని కోరాము. అందుకు సమ్మతించి, కథలు పంపారు. వారికి ఉద్యమాభివందనాలు తెలియజేస్తున్నాను.

అనేక ప్రయత్నాల వల్ల లభించిన కథలలో నుండి కొన్నింటిని ఎంపిక చేసి సంకలనం గా వేస్తున్నాం. ఎంపిక కాని కథలకు, మా దృష్టికి రాక మిగిలిన కథలకు క్షమాపణలు.

మా తపనను అర్థం చేసుకొని, కథ రాయలేని తమ అశక్తతను తెలిపి, వారి పరిధిని తెలిపిన కథకులకు నమస్సులు.

మా ప్రతి ప్రయత్నాన్ని ప్రోత్సహించినట్లే, ఈ ఉద్యమ కథా సంకలనానికి ముందుమాట రాసి వెన్నుతట్టిన శ్రేయోభిలాషి జయధీర్ తిరుమలరావు గారికి కృతజ్ఞతలు.

ఆగస్టు, 2011.

కర్రి ఎల్లారెడ్డి
డా॥బి.వి.ఎన్. స్వామి



ముందు మాట

# ఉద్యమ మాగాణంలోంచి తొలుచుకొచ్చిన తెలంగాణ కథాసాహిత్యం

వందేళ్ళ క్రితం ఆవిర్భవించిన ఆధునిక సాహిత్య ప్రక్రియ లలో సామాజిక వాస్తవికత, ఆదర్శాలు ప్రతిబింబించాయి. కాని రానురాను ఆ ఆదర్శాలు కనుమరుగై శైలీ విన్యాసాలు మధించి, నాటకీయత అధికమై ఆత్మలేని శరీరాలయ్యాయి. వీటికే అలంకరణల 'అట్ట'హాసాలు చుట్టి, అనువాద భావాలు దట్టించి సమాజాన్నుండి చేతనైనంత దూరం ఊరేగించారు.

వేలాది కథలతో, వందలాది సంకలనాలతో తులతూగే కథా సంపదలో అలనాటి కథలలో కనుపించే నిజాయితి, సమాజ వాతావరణం, కథానిర్మాణం, ఏదీ కనుపించడం లేదన్నది చాలా మంది పాఠకుల భావన. అందుకే గత తరాలకి సంబంధించిన కథలతో సంకలనాలు రూపొందించి వాటిలో ఈ తరం కథలు కొన్ని కలిపి వందేళ్ళ/సమగ్ర రెండు కథా సంకలనాలు తెస్తున్నారు. సంకలన కర్తల ఉద్దేశ్యం ఏదైనా–ఆనాటి కథలు లేకుండా ఈనాడు మంచికథల గురించి మాట్లాడుకోలేని పరిస్థితి. అంటే మొదటి తరం కథలు ఇప్పటికీ పాఠకులను అలరిస్తున్నాయి. మరి ఆ కథల్లో ఇవ్వాళ కొందరు చెప్పే మంచికథల గుణాలు, నేటి శైలీ విన్యాసాలు లేవు కదా. ఈ నాటి వికసిత/ఆకర్షణీయ మైన భాష, భావనలు కూడా అందులో లేవు. మరెందుకు అవి చిరస్మరణీయా లైనాయి? మంచికథలైనాయి.

ఎందుకంటే ఆ కథలలో మనిషి ఉన్నాడు. మనిషితనం నిండి ఉంది. మనిషైన కథకుడూ కానవస్తాడు. మానవ సమూహం మధ్య కథ నడుస్తుంది. మనుషులను, పదిమంది

కూడిన సమాజవాతావరణంలో నుంచి చూసిన దృక్పథం ఉంది. వ్యక్తివాద / అహంభావ భావనలు లేని ఒక జీవన వాతావరణం ఉంది. వాటి లోంచి కథా వస్తువు ఎగ దుమికింది. కథ రూపొందింది. అందుకు అనుగుణమైన సహజ భాష రూపొందింది. మొదట నుండి తుది దాకా భావన ఒకటి పండుతూ పరిపక్వమవుతుండేది. కథకుడి నిజాయితి భాషలో, భావనలో, ఇతి వృత్తంలో చివరకు ముగింపులో సైతం తేటతెల్లమయ్యేది. కాని రాను రాను శైలి పేరుతో పాఠకుడి అభిమానాన్ని, గౌరవాన్ని కథ చీట్ చేయడం ప్రారంభమైంది. నడమంత్రపు సిరిగలవాడు ఇంట్లో అన్నం తింటూ గొడుగు పట్టించుకున్నట్లు మన కథకులు అలా తయరయ్యారు.

జీవితానికి దూరమై కథనానికి దగ్గర కావడం, కథనాన్నే ప్రేమిస్తూ తను కథకు దూరంకావడాన్ని ప్రక్రియాపరాయికరణ అనవచ్చు. ఐతే ఫుట్‌బాల్ మైదానంలో క్రికెట్ ఆడినట్లు రచయిత పరిధి కుదించుకు పోయిందో విస్తారమైందో తెలియదు గాని చూసేవాడికి మాత్రం ఆట పండడం లేదు. అంపైర్ అనే విమర్శకుడు కూడా ఆటగాళ్ళ చేతిలో చిక్కిపోయాడు. విజిల్ వేయడం కూడా అతడికి నేర్పబడుతోంది. సూచింపబడుతున్నది.

## 1

నిజానికి అంపైర్ అనే విమర్శకుడు ఇవ్వాళలేడు. ప్రచురణకర్త అనే సంపాదకుడే విమర్శకుడు. పుస్తకం ప్రచురించి వేసేవాడే తీర్పరి అయ్యాడు. సాహిత్యం మంచి చెడ్డలు చెప్పే బాధ్యత, డబ్బు వెచ్చించినవాడే గుత్తాకి తీసుకున్నాడు. ఇప్పుడు సాహిత్యంలో–అంటే సృజనాత్మక భావాలను శాసించేవాడు దేశి లేదా పరదేశి పైసాలు మొన్న మొన్న చూశాం. అకాడమీ అవార్డులు రాజకీయ బలానికి, డబ్బు ప్రలోభానికి ఏలా లొంగిపోయాయో చూశాం. ఇవ్వాళ అనువాదం కొందరికి సొంతరచన అయింది. కాపీ కొట్టడమే సృజనాత్మకత. ఈ రీతి ఆగడాలకు కొన్ని పత్రికలు రచయితల కులమత ప్రాంత అభిమానాలకి బాహటంగా గొడుగు పట్టడం చూస్తుంటే సామాన్య జీవికి సాహిత్యంపైన ఉన్న ఆత్మీయత తగ్గిపోతూ ఉన్నది. తరిగిపోయే పాఠకవర్గం ఆత్మీయత స్థానే కథకుడు/ప్రచురణకర్త పట్టుబిగుస్తున్నది. పట్టు బిగించడానికి ఆధిపత్య ధోరణినే ఎంచుకున్నట్లుగా నిన్నమొన్నటి కథా సంకలనాల సంకల్పాలు తేటతెల్లం చేస్తున్నాయి.

విజయనగరం రాజావారు తన వద్ద పనిచేసిన గురజాడని గేయాన్ని ఇలా రాయి, కథను ఇలా మలుచు అని శాసించలేదు. ఆంధ్రపత్రికవారు గరిమెళ్ళని ఆంగ్లేయ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాయకూడదని చెప్పలేదు. మాడపాటిని, సురవరాన్ని, కాళోజీని నైజాం ప్రభుత్వ వ్యవస్థలు ఇలాగే రాయాలని ప్రలోభ పెట్టలేదు. కాని కొద్దిమంది సంపాదకులు / ప్రచురణకర్తలు/ సంస్థలు కథలిలా ఉండాలని నిశ్శబ్దంగా దిశానిర్దేశం చేయడం గమనించాలి. దీని వల్ల 'వార్షిక కథకులు' అంటే ఏడాదికో కథ క్రమం తప్పక రాసే కథకుల జాతి ఒకటి ఆవిర్భవించింది. కొందరు రచయితలు అలా తయారయ్యారు. వారికే మంచికథకులనే ముద్ర పడుతున్నది. ఇది ఈనాటి కథా క్షేత్రంలో సరికొత్త పంట. దీని దిగుబడిని, సృజనాత్మక శక్తిని కళ్ళెం వేసేది సుదూర బ్యాంకు ఖాతాదారులే కావడం గమనించాలి.



ప్రపంచీకరణలో భాగంగా అమెరికా సామ్రాజ్యవాదమే కాదు. అక్కడి భారతీయ ఆర్థికశక్తులు లాభాపేక్ష లేదని ఎంతగా పైకి చెప్పినా ఆర్థిక లాభం కాదు వారికి కావలసింది. ఆ చిన్న పెట్టుబడికి తెలుగుసీమలో తనవర్గం పైచేయిగా ఉండాలనే చింతనకి ఉపకరించడమే దాని లక్ష్యం. నాటక ప్రక్రియలో, కవిత్వంలో, విమర్శలో తమ ఏజంట్లు లేరు. కాబట్టి మిగతా ఒకటీ రెండు కథ, నవల ప్రక్రియల్లో సిద్ధంగా ఉన్నారు. కాబట్టి వాటిని మొదట హస్తగతం చేసుకోవాలని ఉవ్విళ్ళూరుతున్నారు. మిగతా సాహిత్య సాంస్కృతికరంగాలపై తదుపరి పట్టుకోసం వారి ఎదురుచూపు పాశ్చాత్య దేశాల నుండి వచ్చే డబ్బుతో ఎన్జీవో సంస్థలు సేవా కార్యక్రమాలు చేబడితే ఇక్కడి డబ్బున్న కులవర్గాలు ఆరంభంలో గగ్గోలు పెట్టాయి. వాటిని కమ్యూనిస్టులు అని అన్నారు. కొందరు దళితులు, బీసీలు ఆ సంస్థల్లో ఉన్నారు కాబట్టి, తమకి చెందిన కులవర్గాల వారు ఆ తరువాత ప్రగతిశీల శిభిరంలోని కొందరు ఎన్జీవో సంస్థలను నడిపే పరిస్థితి వచ్చినది. కాబట్టి వారినోళ్ళు కట్టుబడ్డాయి. ప్రగతిశీలవాదులు ఇప్పుడా మాట అనడం లేదు.

ఏది ఏమైనా దేశీ ఆర్థిక ప్రమేయం కన్నా, స్వదేశీయులై చెందిన విదేశీసంస్థల ప్రమేయం ఎక్కువగా కథారంగం మీద పడినట్లుగా కనిపిస్తున్న సందర్భం ఇది.

## 2

ఇదే కాలంలో ప్రత్యేక తెలంగాణా అంశం ఇరవై ఏండ్ల నుండి సాహిత్యసాంస్కృతికాంశంగా ఎజెండా మీదకువచ్చింది. ఆ తరువాత రాజకీయరంగం అందులోకి ప్రవేశించింది. ఈ ఇరవై ఏళ్ళకాలంలో కవిత్వంలో, కథా సాహిత్యంలో "తెలంగాణా" ప్రధానవనరుగా, ఇతివృత్తంగా మారింది. రచయితలు తమ సొంత డబ్బు వెచ్చించి వేసుకున్న పుస్తకాలే అధికం. తెలంగాణా అంశం కలిగిన గ్రంథాలను ఇతర ప్రచురణల సంస్థలు దరికి రానివ్వకుండానే తమ ప్రజాస్వామ్య భావాలను అట్టిపట్టుకున్నారు. ఈ పుస్తకాలకు పత్రికల్లో సమీక్షలు రావలసిన స్థాయిలో రావడం లేదు. కొన్ని పుస్తకాల దుకాణాల వారు ఈ పుస్తకాలపై అప్రకటిత నిషేధం విధించారు. ఐనా తెలంగాణ మాండలికం, భాష, జీవితం, సంస్కృతి, సమాజం గురించి వేలాది పుస్తకాలలో చిత్రించడమైంది. ఇది లిఖిత సాహిత్యానికి సంబంధించిన విషయం.

వందలాది మంది కవులూ కళాకారులు ధూంధాంలు, గర్జనలు, సభలూ, సమావేశాల్లో పాటలతో తెలుగు నేలని కుదిపి వేశారు. వేలాది కళాబృందాలు ఎక్కడికక్కడ వెలిసాయి. లక్షలాది సీడి ప్రతులు ఊరూరా మారుమోగాయి. జాతీయ గీతాలై నాలుగు కోట్ల ప్రజల నాలుకలపై చిందు వేశాయి. జముకు గానాలై అవి రహదారులుగా రవీంద్రభారతినే చేసుకున్నాయి. పాటే ప్రజానాయకుడిలా ఎదిగింది. నాయకులు నిర్వీర్యులుగా మారినప్పుడు ప్రజల తరపున పల్లవులే చైతన్యపు కగడాలైనాయి. రాగాలే దారిదీపాలైనాయి. జాతీయోద్యమంలో జమీందారీ వ్యతిరేక పోరాటంలో, తెలంగాణరైతాంగ పోరాటంలో, అభ్యుదయ విప్లవోద్యమాలలో ఉవ్వెత్తున ఎగిసిన పాటకి దీటుగా తెలంగాణాలో పాట జైబోలో అని తొడకొట్టింది.

రోడ్డుమీద బతుకమ్మ గీతమై, ఊళ్ళల్లో కుల సంస్థల డప్పు దరువులై, ఉస్మానియాలో, వివిధ విశవిశ్వవిద్యాలల్లో, వందాలాది కళాశాలల్లో, పాఠశాలల్లో విద్యార్థుల చైతన్యానికి ప్రతీకలై, గర్జనల్లో, మహాసభల్లో లక్షలాది సభికుల ఏకకంఠ నాదమై పాట నినదించింది. ఈ చరిత్రని నమోదు చేస్తే ప్రపంచోద్యమాలకే ఒక ఉదాహరణ అవుతుంది. ప్రేరణనిచ్చే వనరు అవుతుంది.

## 3

పై రెండు రకాల సాహిత్యం తెలంగాణ ప్రజలపక్షాన నిలిచింది. కలాలు, గళాలు తెలంగాణాకి ఇరువైపులా రక్షణ కవచాలైనాయి. మొదటి నుండి లిఖిత సాహిత్యప్రక్రియ అయినకథ కూడా తనవంతు పాత్ర పోషించింది. ఐతే ఉద్యమ కథ అంతగా చరిత్ర వెలుగులోకి రాలేదు. గత కథా చరిత్ర గురించి కొన్ని తవ్వకాలు జరిగాయి. అది ఒక కృషే. కాదనలేము. తెలంగాణా రైతాంగ పోరాట కాలంలో వచ్చిన కథలు వేసిన ప్రగతి ప్రజాస్వామ్యవాదులకి తెలంగాణా ఉద్యమకథలు కనుపించలేదు. ఎందుకంటే వీటిలో శిల్పం లేదు కాబట్టి. ఈ శిల్పం అనే భావన వెనుక ఒక ప్రాంతీయ కులవర్గం దాగి ఉందని తెలంగాణా ప్రజలకు తెలుసు. ఇందుకు సంబంధించి ఎన్ని ప్రశ్నలు ఉబికి వస్తున్నా కప్పదాటులో దాక్కుంటారే తప్ప ప్రజోద్యమకథల సరసన నిలుస్తామని కథా ప్రియులు ముందుకురావడంలేదు. మళ్ళీ తెలంగాణావారే ముందుపడి తమకథలను తామే కథల సంకలనాన్ని అచ్చేయాలి. వాళ్ళే అమ్ముకోవాలి. ఎవరూ సమీక్షలు రాయకపోయినా తెలంగాణా పత్రికల్లోనే రాసుకోవాలి. ఆ సమీక్షకులు కూడా తెలంగాణావాళ్ళే అయ్యుంటారు. ఇలా తెలంగాణా కథా సాహిత్యానికి ఒక పరిమితుల చట్రం గీసే సందర్భం ఇది. సాహితీ మిత్రులుగా కనిపించేవాళ్ళ స్వభావం ఇలా ఉంటే బాహాటంగా ఉద్యమాన్ని వ్యతిరేకించే వర్గాల వాళ్ళ నైజం ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చు.

ఏది ఏమైనా **' తెలంగాణ చౌక్ '** ఎవరినీ, కుహనా సాహిత్య విలువలనీ లెక్క చేయకుండా దూసుకువస్తోంది. ముసుగు అభ్యుదయవాదులు, పలుచని ముసుగుల్లో లేవనెత్తే భాష, శైలి, కథా నిర్మాణాల వంటి అంశాలకు జవాబులతో సహా ఈ సంకలనం మనముందుకు వస్తోంది. ఇంటర్ చదివే పిల్లవాడు మొదలు, లబ్ధ ప్రతిష్ఠులైన 19 మంది కథకుల కథా లాంఛర్లతో తెలంగాణా చౌక్ దూసుకు వస్తున్నది. ఇందులో 1952 నుండి 2011 వరకు రాసిన కథలున్నాయి. ఈ కథలలో ముద్రిత, అముద్రిత కథలు ఉండడం విశేషం.

తెలుగునేల ఉద్యమాలగని. పురుటిపొత్తిళ్ళ చిత్తడినేల. ఇక్కడ ఎన్నో ఉద్యమాలు నడిచాయి. ప్రతి ఉద్యమంలో మొదట పోలీసుల అణచివేత ఉంటుంది. ఆ తరువాత రాజకీయ నాయకుల ద్రోహం ఉంటుంది. ఇవి కాకుండా ప్రజాస్వామ్య పార్టీలు, మేధావులు, రచయితలు గుట్టు మట్టుగా చేసే అపప్రచారం ఒకటి ఉంటుంది. ఎన్నో ప్రచార శక్తులతో ఎదురుపడుతూ పోరాడే ప్రజల పట్ల సానుభూతి చూపే సమయంలో రచయితలు ఆగ్రహ ప్రకటనల (పదం,



నినాదం, భాష, వ్యక్తీకరణ వంటి)కు పెడర్థాలు తీస్తారు. ఇందులో 1969 నాటి కొన్ని నినాదాలు ఉన్నాయి. ఐతే ఆ నినాదాలు విజ్ఞులు నిర్మించినవి కావు. వాటిని ఆగ్రహంతో పెల్లుబికిన ప్రకటనలుగా గుర్తించాలి.

ఆంధ్రా గోబ్యాక్ అన్నా, సాంబార్ గోబ్యాక్ అన్నా, తెలంగాణా అచ్చా-ఆంధ్రా లుచ్చా అన్నా అవి ప్రజల మీద దమనకాండకి ఉసిగొలిపిన తెలంగాణేతరులపై కసిని మాత్రమే వ్యక్తం చేసే విషయాలుగా భావించాలి. అంతే తప్ప బతకడానికి వచ్చిన ఆంధ్రాసోదరులని వారిపై ఆనాడూ, ఈనాడు ఈగవాలనివ్వలేదని గుర్తించాలి. తెలంగాణ ప్రజలను దోపిడి చేయడానికి వచ్చి ఇక్కడ ఉంటూనే ఈ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేవారిని మాత్రం ప్రజలు ఈసడించారు. తెలుగు భాషరాదని, యాస తప్పని, సంస్కృతి తక్కువని, చరిత్ర లేదనే అహంకారాన్ని వ్యక్తం చేసిన పెట్టుబడి వర్గాన్ని వేలెత్తి చూపారు. ఈ నినాదాలు కేవలం అహంకార జనిత ఆధిపత్యాలపైనే అని గమనించాలి. ఈ విచక్షణ చూపని వాళ్ళు వీటిని కుంటిసాకులుగా చూపి ప్రజల మధ్య విద్వేశాలు రగిలే్చ ప్రయత్నం చేస్తారు.

సీమాంధ్రప్రజలతో తెలంగాణా ప్రజలకు స్నేహం ఉంది. అభిమానం ఉంది. ఒకరితో ఒకరికి ఎన్నడూ పేచీ లేదు. పేచీ అల్లా సమైంక్యాధ్రక్రౌర్యానితో... పెట్టుబడితో... ఆధిపత్యానితో... దోపిడితో మాత్రమే. అందుకే తెలంగాణా ఉద్యమం స్వభావ రీత్యా అంతిమంగా పెత్తందారీ వర్గాలతోనే. అది ప్రాంతేతర వర్గాలు కావచ్చు. స్వప్రాంత ధనిక కులవర్గాలతో కావచ్చు... అందుకే దేశవ్యాప్తంగా ఈ పోరాటానికి ప్రజల మద్దతు లభిస్తున్నది. ఈ వర్గ పోరాటం ప్రాంతీయ అస్థిత్వ పరిరక్షణ కోసం సాగుతున్నది. ఐతే ఇందుకు సంపూర్ణంగా సహకరించాల్సిన వామపక్ష పార్టీలు పెత్తందారులకు కొమ్ముకాస్తున్నందువల్ల ప్రజాపోరాటానికి నైతికంగా, సైద్ధాంతికంగా సహకారం అందించడం లేదు. విప్లవ పార్టీలు ప్రజలుచేసే ఉద్యమంలో పాల్గొంటే మొత్తం ఉద్యమానికి వేరే రంగులు పులిమి అణచి వేస్తారని వాళ్ళు కొంతదూరంగా ఉంటున్నారు.

ఇకపోతే బూర్జువా జాతీయ, ప్రాంతీయ పార్టీలు తమ చేతనైనంతగా ఉద్యమాన్ని ద్వంద్వ స్వభావంతో ముందుకు పడనివ్వడం లేదు.

కేవలం సాధారణ ప్రజలు, విద్యార్థులు, కవులు, రచయితలు శాంతియుతంగా జరిపే ఉద్యమం ఇది. ఐతే నిరంతరం ఉద్యమాన్ని నీరుగార్చే శక్తులపై ఆగ్రహంతో ఊగిపోతూ కూడా సంయమనంతో చేసిన రచనలే ఎక్కువ. ఐతే అక్కడక్కడ కొన్ని ఆగ్రహ ప్రకటనలు కూడా వెలువడడం సహజం. లోగడ చెప్పుకున్నట్లుగా ఈ ప్రకటన తెలుగు జాతి, భాషా, జన సమూహాలకు వర్తించదు. "కలసి ఉండడానికే విడిపోదాం" అనే ఆలోచన వీళ్ళది. మిగులు డబ్బు సంస్కృతిని పెంచి పోషించే రాజ్యం, దానితో పోరాడే వామపక్షాలు కూడా ఆ సంస్కృతికే కొమ్ముకాయడం ఈ దేశం చేసుకున్న దౌర్భగ్యం. కులవర్గ సమీకరణలో వామపక్ష భావజాలం తమ మానిఫెస్టోలో మార్చునీ, మావోని కూడా పక్కన పెట్టేయడం ఒక వింత. అరవై ఏళ్ళ

ఉద్యమాన్ని బూచిగా చూపి కొత్తగా తెరకెక్కిన చిన్న రాష్ట్రాల ఆకాంక్షని భయపెడట్టడం ఎందువల్ల? ఎవరికి లాభం? పెట్టుబడిదారులకే కదా. ఈ వాస్తవాన్ని గుర్తించి పోరాడాల్సిన జనం పార్టీలు తమ కేడర్‌ని ఇతర చిన్న చిన్న సమస్యలపై నిరంతరం దారి మరలుస్తుంటుంది. అందుకే వామపక్ష మేధావులు, రచయితలు తమ సృజనాత్మకతని ఈ వైపుగా ఉన్ముఖం కానివ్వడం లేదు. అందువల్ల ప్రస్తుతం తెలంగాణా ప్రాంత ఆకాంక్ష అనే ఏకైక మానిఫెస్టోని తీసుకుని ఇక్కడి రచయితలు రచనలు చేస్తున్నారు. ఈ రచయితలలో చాలామంది ఇతర తెలంగాణేతర ప్రాంత ప్రజాస్వామికోద్యమాలను బలపరిచే లక్షణం ఉన్నవాళ్ళే అధికం. లోగడ ఎన్నోసార్లు వారితో కలసి బలిదానాలు కూడా చేశారు. జైళ్ళకెళ్ళారు.

## 4

ఇది కథా సంకలనానికి ముందుమాట అయినప్పటికీ ఇటీవల వెలువడిన "కావడి కుండలు" అనే కవితా సంకలనం గురించి ముచ్చటించుకోవాలి. ఏభైతొమ్మిది మంది సీమాంధ్ర కవులు తెలంగాణా ప్రత్యేక రాష్ట్రం ఆకాంక్షకి తమ చేయూత తెలుపుతూ కవిత్వ రాసి ప్రచురించడం ముదావహం. ఈ ఒక్క ప్రయత్నం రెండు ప్రాంతాల తెలుగు ప్రజల మధ్య ఒక వంతెనై సజీవంగా నిలుస్తుంది. ఈ వంతెనగా గుండా ఇరువైపులా సంభాషణ జరుపుకోవచ్చును. అటు 'కావడి కుండలు' రచయితలు, ఇటు అంతా సంఖ్యలో తెలంగాణా రచయితలు కలిసి ఒక చోట సమావేశం కావాలి. ఈ వేదిక ఇరుప్రాంత ప్రజల మధ్య తలెత్తే కొన్ని విషయాలు చర్చిస్తుంది. ఇద్దరి మధ్య భాషజాతి సాహిత్య సాంస్కృతిక అనుబంధాన్ని పటిష్టం చేస్తుంది. ఈ వేదిర ఒక గొప్ప ఆధునిక సాహిత్య నిర్మాణంగా ఉండాలని కోరుకుందాం. బలహీనుల పక్షాన నిలవడానికి బలవంతులైన ప్రచురణకర్తలు ముందుకు రానప్పుడు, సీమాంధ్ర బలహీన వర్గాలకు చెందిన కవులూ, రచయితలే ముందుకు రావడం గొప్ప విషయం. కథకులకు ఇలాంటి చైతన్యం లేకపోవడం బాధాకరం.

అణగారిన శక్తులురాసే మంచి కథలను వ్యక్తులూ, ఏ సమగ్ర సంకలనాలూ దాచి ఉంచలేవు. కాలం కడుపున దాగే సత్యం ఎన్నడో ఓనాడు ఆవిష్కృతం కావల్సిందే.

మూడు నాలుగు దశాబ్దాల నుండి ఎన్నో పత్రికలు, కవితలు, కథలు, నవలల పోటీలు పెట్టి తమ వాళ్ళకి అధికంగా, తమ దృష్టికి మాత్రమే వచ్చిన రచనలకు ఒకటీ అరా బహుమతులను ప్రతి ఏటా ప్రధానం చేస్తాయి. ఆ "మంచి" రచనలు ఇవ్వాళ ఏమయ్యాయి? అందులో ఎన్ని మిగిలాయో ఆ పత్రికల వారైనా, ఆనాటి సంపాదకులైనా ఇప్పుడు చెప్పగలరా? పట్టించినా కొందరికి బహుమతులు ఇప్పించగలరు. సంకలనాల్లో స్థానం ఇప్పించగలరు. అంతేగాని వాటిని మంచికథలుగా ఎల్లకాలం చెలామణి చేయలేరు. ప్రచారం చేయగలరేమోగాని మంచి రచనగా మిగలాలని రేపటిని శాసించలేరు. ఇంతకీ ఏది మంచి? ఏది చెడు?

కాళోజి, సురవరం ప్రతాపరెడ్డి, ఎన్.ఎస్. ప్రకాశరావు, తాడిగిరిపోతరాజు, రావిశాస్త్రి, కారా, భూషణం, రాజారాం, స్వామి వంటి కథకులకు ఏ అవార్డులు ఎప్పుడు వచ్చాయి. వారి కథలను 'మంచి' కథలుగా గుర్తించి ఎన్ని ఏ సంకలనాల్లో ఎప్పుడు వేశారు?



సాహిత్య ప్రక్రియలకు పునర్జన్మించే స్వభావం ఉంటుంది. సమాజమే వాటిని తిరిగి స్వీకరిస్తుంది. మంచి కథలు కూడా అలా గుభాళిస్తాయి. వాటిని ఏజెంట్ల బలంతో, ఆర్థిక బలంతో ఆపలేరు. ఇది గతితార్కిక చారిత్రక కథా సాహిత్య అవగాహన. ఒక ఉద్యమాన్ని, ఒక సమాజాన్ని, ఒక అవసరాన్ని గుర్తించి రచన వెలువడుతుంది. వ్యక్తివాద పోకడలోంచి వెలువడిన రచన ఏదీ నిలవదు. మిరుమిట్లు గొలపడమే కథకి జీవం, బలం ఉన్నట్లు కాదు. ఖరీదైన సంకలనంలో బలహీనమైన కథలను బలవంతంగా చొప్పించడం వల్ల పెద్దగా ఒరిగేదేమీ లేదు. ఆ సంకనాల్లో రాని కథలు చెడ్డవని, ఎవరూ చెప్పలేరు.

ఈ సందర్భంలోనే –

**" తెలంగాణా చౌక్ "** లో అన్ని కథలు బాగున్నాయని అనలేం. మంచి కథలు ఎక్కువగా ఉన్నాయని మాత్రం చెప్పగలం. శైలీ శిల్పం ఉన్న కథలూ ఉన్నాయి. అవి లేకున్నా వస్తు ప్రాధాన్యంతో, నిబద్ధతతో రాసిన కథలూ ఉన్నాయి. ఈ కథల సంకలన కర్తలనో, ప్రచురణ కర్తలనో మెప్పించడం కోసం రాయబడలేదు. రాసిన వాటిని సేకరించడం జరిగిందని మాత్రం గుర్తుంచుకోవాలి. ఎవరి మెహర్‌బానీ కోసం, పేరు ప్రఖ్యాతుల కోసం రాయబడని ఈ కథల్లో ఒక ప్రాంతం ప్రజలపట్ల, వారు చేసిన, చేస్తున్న ఉద్యమాల పట్ల గౌరవాన్ని తెలియజేస్తున్నాయి. ఇలా ఒక సంకలనం వస్తుందని, అందులో తన కథ ఒకటి ఉంటుందని కథా రచయితలు అనుకుని ఉండరు. అందువల్ల ఈ కథలు మొదటి తరం తెలుగు రచయితల మమేకత, సామాజిక ఆవశ్యకత నుండి వెలువడిన జీవధార, ఆర్థ్రత, మమేకతలు కలగలసిన కథలుగా భావించాలి.

ఈ కథలను మనసారా ఆహ్వానించాలని, వీలైతే ఉద్యమ అవసరానికి వీటిని తిరిగి ఉపయోగించుకోవాలని ఆశిస్తున్నాను.

ఉత్తర తెలంగాణా కథలపై పిహెచ్.డి. చేసి, ఆయా కథకుల వివరాలను "అందుబాటు"గా పొందుపరిచి స్వయంగా కథకుడైన బి.వి.ఎన్. స్వామి అభినందనీయుడు. అలాగే తెలంగాణ సాహిత్యాన్ని విరివిగా ప్రచురిస్తూ ప్రస్తుత సంకలనానికి సహా సంపాదకులుగా, ప్రచురణకర్తగా వ్యవహరిస్తూ స్వామి కృషికి సహకారం అందించి పుస్తక రూపం కలిగించిన కర్ర ఎల్లారెడ్డిగారికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

హైదరాబాదు **జయధీర్ తిరుమలరావు**

తేది:20-01-2011






# మా పంతులు

**పి. యశోదారెడ్డి**

ఆయాళ్ళ పొద్దున నేను సాల్లెకే పోవద్దనుకున్న. పంతులు జెప్పిన గుణింతం కాకుర్తం, నాకింకా కంఠపాఠం రానేలేదు. నేను పొయ్యేటప్పటికె మా పెబ్బ నరసింహచారి శ్రీ చుక్కల పట్టి సదువుకం మొదలువెట్టి ఉంటడు. ఇగ ఇప్పుడెంత ఉర్కి ఉర్కి ఎగపోసుకుంట బోయినా, నా పేరు చుక్కల్లనే జేర్తది. ఆ ఏక్‌సౌ గ్యారా గాణి తోన చెడి దెబ్బలు దిని, గోడకుర్చి గూసుండి కోదండానికి యాళ్ళాడ వద్కం కన్న మెల్లగ ఇల్లుదాటి, వాయిళ్ల దాపునుండి మామిడిపంపుల్ల వడి ఊరబాయి కాడ్కి వోయింది నయం. ఆడ్కిబోతినంటే ఇర్గబూసిన చింతలన్ని ఎక్చొచ్చు. రొండు చేతులా చింతపువ్వ చిగురుదిని, ఇంగా కీసలు నింపుకోనచ్చు. లకుముకిపిట్ట తీర్గ మోటచిమ్ముల కాణ్ణుండి కాన్‌చిడి గొట్టి ఈత లాడొచ్చు. అయినంక సిగురు దీస్కపోయి వష్ఠిం నాంచారమ్మ కిస్తె నాకు గోలీలకు పైసలన్న వొస్తవి అని అనుకున్నడు.

ఇట్లని అనుకుంట ఉండంగనె యాడికెళ్లో బండ్లు దరిమిన సప్పుడు. ఒక్కడు కొమ్మ్మాదిన సప్పుడు ఇనొచ్చింది. అరె ఇదే ఇదేందని ఇక్కడక్కడ పారజూసెట్యాళ్లకు, పెండ్లి మెరిమణ తీర్గ బండ్ల బారు గానొచ్చింది. బండెనుక బండి, బండెనుక బండి, ఇరవై అయిదు బండ్లున్నవి. ఈ బండ్లకు మాంచి అర్సమైన ఎడ్లను గట్టిన్రు. ముందటి జతలల్ల మా ఎంకన్న లచ్చున్న గూడ ఉన్నట్లు పొలిపెర గండ్లవడ్డది. ముందల సింగారించిన అద్దాల బండ్లు, బుర్కబండ్లు, ఆ ఎన్క

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=521**